క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చిట్యాల : మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో మల్లన్నగుడి వద్ద సీసీ రోడ్డు పనులను మంగళవారం ఆ గ్రామ సర్పంచ్ కక్కిరేణి బోందయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కేటాయించిన నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఉప సర్పంచ్ బాతరాజు రవీందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఆవుల నాగరాజు, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, మల్లన్న గుడి అధ్యక్షుడు ఎర్రగోని మల్లేశం, పెద్ద గొల్ల ఐలయ్య, సారెగొల్ల బుచ్చయ్య, కృష్ణ, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పంతంగి మదనాచారి, బీఆర్ఎస్ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి యాకారి నరేందర్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల : పీఆర్‌టీయూ–టీఎస్ చిట్యాల మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం జరిగిన ఆ సంఘం సమావేశంలో ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షుడిగా బాదం భిక్షపతి, అధ్యక్షుడిగా రెబల్లె శరత్, ప్రధానకార్యదర్శిగా బండ విజయ్‌కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మారెడ్డి అంజిరెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.కృష్ణారెడ్డి, శంకర్, కృష్ణమూర్తి, మల్లికార్జున్, సత్తయ్య, సైదులుగౌడ్, అంజయ్య, కరుణాకర్, లింగస్వామి పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

మునుగోడు : ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో అఖిలపక్ష నాయకులు చేపట్టిన దీక్షలు 19వ రోజుకు చేరాయి. దీక్షలకు మంగళవారం ఇప్పర్తి గ్రామస్తులు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్య, పోగుల సుధాకర్‌రెడ్డి, నందిపాటి వెంకన్న, శేఖర్, భిక్షం, రాములు, ముత్తయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

నల్లగొండ : ఇటీవల గుండెపోటుతో చనిపోయిన పట్టణ ఫొటోగ్రాఫర్ యూనియన్ సభ్యుడు రామనాథం కుటుంబానికి మంగళవారం రాష్ట్ర కుటుంబ భరోసా నుంచి రూ.లక్షా 45వేలు, పట్టణ ఫొటోగ్రాఫర్ యూనియన్ తరుపున రూ.65వేలు, మొత్తం రూ.2 లక్షల 10వేలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షకార్యదర్శులు శ్రీమన్నారాయణ, కృష్ణ, రామకృష్ణ, గిరిప్రకాష్, పట్టణ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కార్యదర్శి గిరీష్, సుమన్, మల్లేష్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని బొల్లేపల్లి గ్రామానికి చెందిన బండారు నర్సింహ రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఈ మేరకు నర్సింహ మృతదేహాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పంపిన రూ.60వేల ఆర్థికసాయాన్ని ఆయన అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, జిల్లా కార్యదర్శి మాద లింగస్వామి, ఎంపీటీసీ వల్లపు నాగలక్ష్మిశ్రీనివాసరెడ్డి, చెరుకు యాదగిరి ఉన్నారు. అదేవిధంగా నర్సింహ మృతదేహాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ.25వేలు అందజేశారు. ఆయన వెంట జెడ్పీటీసీ తరాల బలరాములు తదితరులున్నారు.

డస్ట్‌బిన్లు అందజేత



డస్ట్‌బిన్లు అందిస్తున్న ఐకాన్ ఆస్పత్రి డాక్టర్లు

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని విద్యానగర్ పార్కుకు స్థానిక ఐకాన్ హాస్పిటల్ యాజమాన్యం మంగళవారం డస్ట్‌బిన్‌లు అందజేశారు. అనంతరం డాక్టర్ శశాంక్, డాక్టర్ సాయి మౌనిక, డాక్టర్ రవి శంకర్, డాక్టర్ దీప్తిలను కాలనీ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, డాక్టర్ మనోహర్, కాలనీ గౌరవాధ్యక్షుడు సింగం రామ్మోహన్, చకిలం వేణుగోపాల్‌రావు, బుట్టిడ్డి వీరారెడ్డి, పంతులు శ్రీనివాసులు, శ్రీరాములు, డాక్టర్ సుచరిత తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సొడమ్మ జాతర

కేతేపల్లి : మండల కేంద్రంలో సొడమ్మ జాతరను యాదవులు రెండోరోజు మంగళవారం వైభవంగా నిర్వహించారు. మహిళలు సొడమ్మ దేవతకు నైవేద్యాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా యువతీ, యువకుల కోలాటాలు, మాణిక్యమ్మ వేషధారణ అలరించాయి. ఓ లింగా.. ఓ లింగా అంటూ యాదవ యువకులు భేరీలు తిప్పుతూ సంప్రదాయ రీతిలో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సాయంత్రం వేళ వ్యవసాయ క్షేత్రాల్లో వదిలిన పొడుపు గొర్రెను పట్టుకునేందుకు యువకులు పోటీపడ్డారు. వేడుకల్లో స్థానిక సర్పంచ్ జటంగి ముత్తమ్మ, ఎంపీటీసీ ఎర్రబోయిన వెంకన్న, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



మాణిక్యమ్మ వేశధారణలో యాదవులు

ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలదే హవా

నల్లగొండ : నల్లగొండ పట్టణంలోని సప్తపది జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కె. గణేశ్ 1000 మార్కులకు 973 మార్కులు, ఎం. నవ్య 964 మార్కులు, ఎ. మానస 905 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో మణికంఠ 911 మార్కులు సాధించాడు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఎం.నవ్య 447 మార్కులు, బి. శ్రావణి 445 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ రామోహన్‌రావు, అధ్యాపకులు శ్రీనివాసరావు, శ్యాంలు అభినందనలు తెలిపారు.

ఆల్ఫా విద్యార్థుల ప్రతిభ



వి.అఖిల బైపీసీ 981



అనూష ఎంపీసీ 973



రేణు సీఈసీ 963



నజియాబీ హెచ్‌ఈసీ 963



నవ్య ఎంపీసీ 456 ప్రథమ సంవత్సరం



ప్రవళిక బైపీసీ 423 ప్రథమ సంవత్సరం

నల్లగొండ : ఇంటర్మీడియట్ ఫలితాల్లో నల్లగొండలోని ఆల్ఫా జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో తమ కళాశాల అన్ని గ్రూపుల్లోనూ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిందని ప్రిన్సిపాల్ బాదిని రవికుమార్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో వి.అఖిల 981 మార్కులు, అనూష ఎంపీసీలో 973 మార్కులు, బి.రేణు సీఈసీలో 963, నజియాబీ హెచ్‌ఈసీలో 963 మార్కులు, జి.మానుశ్రీరెడ్డి 963 మార్కులు, ఎంఈసీలో ఎండీ ఆసిఫ్ 968 మార్కులు, వి. సింధు ఎంపీహెచ్‌డబ్ల్యూలో 966 మార్కులు, భానుతేజ 943 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో నవ్య 456, బైపీసీలో బి.ప్రవళిక 423, సీఈసీలో పూజిత 476, హెచ్‌ఈసీలో నజ్రా హైమన్ 453మార్కులు సాధించారు.

నల్లగొండ ఎస్ఆర్ విద్యార్థుల ప్రతిభ



అరవింద్, ద్వితీయ సంవత్సరం బైపీసీ 990



వైశాలి ఎంపీసీ 470 ప్రథమ సంవత్సరం



సిరిని ఎంపీసీ 987

నల్లగొండ పట్టణంలోని ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో బి. అరవింద్ 1000 మార్కులకు 990 మార్కులు, ఎంపీసీ విభాగంలో జి. సిరిని 987మార్కులు సాధించింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఎం వైశాలి 470 మార్కులకు 466, బి. యోగేష్ 465, అక్షిత 464 మార్కులు, బైపీసీలో వి. విస్సీ 433 మార్కులు సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, జోనల్ ఇన్‌చార్జి నాగిరెడ్డి, కమలాకర్, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, ఏఓ సరితారెడ్డి అభినందించారు.

కనగల్ ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



కల్యాణి 962 బైపీసీ

కనగల్ : ఇంటర్మీడియట్ ఫలితాల్లో కనగల్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను లక్ష్మీ ప్రసన్న 455 మార్కులు, రెండో సంవత్సరంలో 1000 మార్కులకు స్రవంతి 972 మార్కులు, బైపీసీ మొదటి సంవత్సరంలో 440కి పూజా 421 మార్కులు, ద్వితీయ సంవత్సరంలో 1000కి గాను కళ్యాణి 962 మార్కులు, సీఈసీ మొదటి సంవత్సంరలో 500లకు రేణుక 403, ద్వితీయ సంవత్సరంలో 1000కి శివరాజ్ 954మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మమత తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 113 మంది విద్యార్థులకు గాను 56మంది (49.55శాతం) ఉత్తీర్ణులు కాగా, ద్వితీయ సంవత్సరంలో 117మంది విద్యార్థులకు 66మంది (56.41శాతం) ఉత్తీర్ణత సాధించారు.

మర్రిగూడ మండల టాపర్‌గా కొమిర లిఖిత



కొమిర లిఖిత 950/1000

మర్రిగూడ : ఇంటర్ బోర్డు మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ మర్రిగూడ మండల ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మొదట సంవత్సరం ఎంపీసీలో చెరుపల్లి అమూల్య వర్షిని 436/470, బైపీసీలో ముంత హనీషా 304/440 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో కొమిర లిఖిత 950/1000 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఎంపీసీలో బండి పూజ 938 సాధించింది. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ శివస్వరూపరాణితో పాటు అధ్యాపకులు అభినందించారు.

నాంపల్లి ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

నాంపల్లి : ఇంటర్మీడియట్ ఫలితాల్లో నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరంలో కళాశాలకు చెందిన 148 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 135 మంది ఉత్తీర్ణత సాధించారు. 91.21 శాతం ఫలితాలు నమోదయ్యాయి. ప్రథమ సంవత్సరంలో 119 మంది పరీక్షకు హాజరుకాగా 103 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 86.5 శాతం ఫలితాలు నమోదయ్యాయని కళాశాల ప్రిన్స్‌పాల్ గంధం మోహన్‌రావు తెలిపారు.



నిక్షిత 984 ఎంపీసీ ద్వితీయ సంవత్సరం



సన్నాయిల శోభ 968 ఎంపీసీ



ఆంజనేయులు 929 సీఈసీ



జినుకల పూజ 918 బైపీసీ

ద్వితీయ సంవత్సరం టాపర్లు..

వెలగపూరి నిక్షిత 1000 మార్కులకుగాను ఎంపీసీలో 984 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. సన్నాయిల శోభ 968 ఎంపీసీలో మండలంలో తృతీయ స్థానంలో నిలిచింది. సన్నాయిల ఆంజనేయులు సీఈసీ 929 మార్కులు, జినుకల పూజ బైపీసీలో 918 మార్కులు సాధించారు.

ప్రథమ సంవత్సరం టాపర్లు..

దండిగా నాగేశ్వరి ఎంపీసీ 470 మార్కులకు గాను 428 సాధించింది. కామిశెట్టి శివాణి ఎంపీసీలో 390, కన్నెబోయిన శివాని బైపీసీలో 362, గడ్డి మానస బైపీసీ 354, భారీ శివ సీఈసీ 311 మార్కులు సాధించారు.

నాంపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



చిత్రియాల అంకిత 979 బైపీసీ



పూల దివ్య 972 ఎంపీసీ



దామెర మహేష్ 913 సీఈసీ



తిరుమణి అఖిల 438 ఎంపీసీ ఫస్టియర్



నేతళ్ల శ్రావణి 420 ఎంపీసీ ఫస్టియర్

ఇంటర్ ఫలితాల్లో నాంపల్లి మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 113 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందులో 111 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 98 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రథమ సంవత్సరంలో 123 మంది విద్యార్థులకు గాను 118 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 95.93 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

ద్వితీయ సంవత్సరం టాపర్లు..

చిత్రియాల అంకిత బైపీసీ 1000 మార్కులకుగాను 979 మార్కులు సాధించి మండల ద్వితీయ స్థానంలో నిలిచింది. పూల దివ్య ఎంపీసీలో 972, దామెర మహేష్ సీఈసీలో 913, కె.దివ్య ఎంఈసీ 612 మార్కులు సాధించారు.

ప్రథమ సంవత్సరం టాపర్లు..

ఇంటరు ప్రథమ సంవత్సరం ఎంపీసీలో తిరుమణి అఖిల 438 మార్కులు, నేతళ్ళ శ్రావణి 420, సీఈసీలో పెరిక మహేశ్వరీ 356 మార్కులు సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్స్‌పాల్ కవిత అభినందించారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ

నార్కట్‌పల్లి : ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ఎస్సీ గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బైపీసీ విభాగంలో డి. మంజుల 986/1000, ఎన్. లక్ష్మీ నారాయణ 983/1000, పి. మైత్రీ 983/1000, ఎంపీసీ విభాగంలో లక్ష్మీప్రసన్న 983/1000, కె. అక్షయ 989/1000 మార్కులు సాధించినట్లు ఆ కళాశాల అధ్యాపకులు తెలిపారు.

వల్లాల మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



లట్టిపల్లి వైష్ణవి 981 ఎంపీసీ



లోడె నవ్య 972 ఎంపీసీ



చీమల ఉమ 967 ఎంపీసీ



పడాల తేజశ్రీ 966 బైపీసీ



కొడిదల రమ్య 420 బైపీసీ ప్రథమ సంవత్సరం

శాలిగౌరారం : ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండలంలోని వల్లాలలో గల ప్రభుత్వ మోడల్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 35 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా ద్వితీయ సంవత్సరంలో 55 శాతంగా నమోదైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాగిణి మంగళవారం వెల్లడించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో లట్టిపల్లి వైష్ణవి 1000 మార్కులకుగానూ 981 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచింది. లోడె నవ్య ఎంపీసీ 972 మార్కులు, చీమల ఉమ ఎంపీసీ 967 మార్కులు, బైపీసీలో పడాల తేజశ్రీ 966 మార్కులు, సీఈసీలో బండారు అంకిత 922 మార్కులు సాధించి టాప్‌లో నిలిచారు. అదేవిధంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం బిపిసిలో కొడిదల రమ్య 440 మార్కులకు గానూ 420 మార్కులు సాధించి టాప్‌లో నిలిచారు. పాఠశాలకు చెందిన ఇంటర్మీడియట్‌లో అమ్మాయిలే టాపర్లుగా నిలువడం గమనార్హం. పాఠశాలలో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

విధుల్లో చేరిన నలుగురు పంచాయతీ సెక్రటరీలు

మర్రిగూడ : తమను రెగ్యులరైజ్ చేయాలని జేపీఎస్‌లు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం 12వ రోజు కొనసాగింది. మండలంలో మొత్తం 15మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉండగా అందులో ప్రభుత్వ ఆదేశాల మేరకు నలుగురు విధుల్లో చేరారు. ఒక్కరు ఆన్‌లీవ్‌లో ఉన్నారు. మిగతా పది మంది విధుల్లో చేరలేదని ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు తెలిపారు.

వైన్స్‌ల ఎదుట మద్యం ప్రియుల ఆందోళన

మర్రిగూడ : మండల కేంద్రంలోని మూడు వైన్స్‌ల ఎదుట మంగళవారం మద్యం ప్రియులు ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వం మద్యం ధరలను తగ్గించినప్పటికీ పాత స్టాక్, పాత ఎంఆర్‌పీ ధరలకే విక్రయిస్తున్నారని వైన్స్ షట్టర్లను మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ రంగారెడ్డి ఘటన స్థలానికి చేరుకొని మద్యం ప్రియులకు నిబంధనలు వివరించడంతో సమస్య సద్దు మణిగింది. ఈ సందర్భంగా నాంపల్లి ఎక్సైజ్ సీఐ బద్దభూషన్ మాట్లాడుతూ పాత స్టాక్ పాత ఎంఆర్‌పీ ధరలకే విక్రయిస్తారని పేర్కొన్నారు.

15 నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు



మాట్లాడుతున్న కనగల్ ఎంపీడీఓ

చిట్యాల : ఈ నెల 15వ తేదీ నుంచి 17వ వరకు చిట్యాల మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు చిట్యాల ఎంపీపీ కొలను సునితవెంకటేష్‌గౌడ్ తెలిపారు. చిట్యాల ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి ఒక టీం చొప్పున అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ జట్లు పోటీల్లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఈ నెల 13వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని కోరారు. వివరాలకు చిట్యాల జెడ్పీహెచ్ఎస్ పీఈటీ రవీందర్ 9848024159 సెల్ నంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ బి.లాజర్, మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి, ఎంఈఓ నర్సింహ పాల్గొన్నారు.

కనగల్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 15నుంచి 17వరకు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో సంబంధిత అధికారులు, పీఈటీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 15సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల యువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 12వ తేదీ వరకు ఎంపీడీఓ కార్యాలయంలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పోటీలకు ఎంపీపీ కరీంపాషా చైర్మన్‌గా వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తరి రాములు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం'

కట్టంగూర్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించి కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య విమర్శించారు. మంగళవారం మండలంలోని అయిటిపాముల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీల సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజువారి కూలీ రూ.600 ఇస్తూ పనిదినాలు 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఇటికాల సురేందర్, ఏపీఓ రాంమోహన్, ఎఫ్ఏ లక్ష్మణ్, రమేష్, వినోద్, చంద్రకళ ఉన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

చండూరు : అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు నలపరాజు రామలింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలోని మాదగోని నరసింహ భవనంలో జరిగిన సీపీఐ కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, తిప్పర్తి రాములు, బరిగెల వెంకటేష్, దోటి వెంకన్న, గంట రమేష్, వెంకన్న, ఊషయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

కనగల్ : యాసంగి సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చెట్లచెన్నారం ఐకేపీ సెంటర్‌తో పాటు పలు కేంద్రాలను తెలంగాణ విద్యావంతుల వేదిక బృందం సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ త్వరితగతిన ధాన్యాన్ని సేకరించాలని ఏపీఎం బత్తుల సరహరికి సూచించారు.

కొనసాగుతున్న సమ్మె

మునుగోడు : తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. సమ్మెకు మంగళవారం గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు రెడ్డిమళ్ళ యాదగిరి, కార్యదర్శి లక్ష్మయ్య, పెద్దమ్మ, శంకర్, లింగయ్య, అండాలు, పెంటయ్య ఉన్నారు.

ఆడపిల్ల భారం కాకూడదనే కల్యాణ లక్ష్మి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ టూటౌన్ : ఆడపిల్లలు పేద కుటుంబాల వారికి భారంగా భావించకూడదనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలు ప్రవేశపెట్టారని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండలోని వీటీ కాలనీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 319 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లలకు రూ. లక్షా 116 లు అందిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. నల్లగొండను దత్తత తీసుకున్న కేసీఆర్.. ఇచ్చిన హామీ మేరకు రూ. 1200 కోట్లతో నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఆర్డీఓ జయచంద్రారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మార్కెట్ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, కనగల్ ఎంపీపీ కరీం పాష, తిప్పర్తి, కనగల్ తహసీల్దార్లు కృష్ణయ్య, శ్రీను, నాయకులు అభిమన్యు శ్రీనివాస్, వంగాల సహదేవరెడ్డి, అలకుంట్ల నాగరత్నంరాజు, దోటి శ్రీనివాసులు, బకరం వెంకన్న, బోనగిరి దేవేందర్, పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, దేప వెంకట్‌రెడ్డి, అయితగోని యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి



కలెక్టరేట్‌లో మిల్లర్లతో మాట్లాడుతున్న నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ : ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ అధికారులు, మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిరోజు నల్లగొండ మండలంలో 150 లారీలు, తిప్పర్తి మండలంలో 80 లారీలు, కనగల్ మండలంలో 100 లారీల చొప్పున కాంట్రాక్టర్లు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు తరలించాలన్నారు. మిల్లర్లు మిల్లింగ్ కెపాసిటీ 100% పూర్తయిపోయినా 150 శాతం వరకు ధాన్యం దిగుమతి చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ మిల్లర్లు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో 150 శాతం కెపాసిటీ వరకు ధాన్యం దిగుమతి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వరరావు, తిప్పర్తి పీఏసీఎస్ చైర్మన్ పి.సంపత్, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ పంకజ్ యాదవ్, రైసు మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వేగంగా ధాన్యం ఎగుమతి చేయాలి

నల్లగొండ రూరల్ : ధాన్యం కొనుగోళ్లు, ఎగుమతులు వేగంగా చేయాలని డీఆర్‌డీఏ ఏపీడీ శైలజ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. నల్లగొండ మండలంలోని జీ చెన్నారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించి రైతులతో మాట్లాడారు. లారీలు రోజు రావడంలేదని రైతులు ఏపీడీకి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలిసిన లారీలు ఉంటే మాట్లాడుకోవాలని, లారీలు అందుబాటులో లేకపోతే ట్రాక్టర్ల ద్వారా ధాన్యం మిల్లు వద్దకు తరలించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఓ స్ఫూర్తిరెడ్డి, సర్పంచ్ ఉప్పునూతల వెంకన్న యాదవ్ పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం పరిశీలన

చండూరు(గట్టుప్పల) : గట్టుప్పల మండల పరిధి నామాపురం కొనుగోలు కేంద్రంలో మంగళవారం కురిసిన వర్షానికి రైతుల ధాన్యం పూర్తిగా తడిసింది. తహసీల్దారు శ్రీనివాసులు కేంద్రాన్ని సందర్శించారు. నష్టపోయిన రైతుల వివరాలను జిల్లా అధికారులకు పంపించనున్నట్లు తెలిపారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఏడీఏ

మర్రిగూడ : మండల కేంద్రంతోపాటు యరగండ్లపల్లి, శివన్నగూడ, కుదభాక్షపల్లి, నామాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేకాధికారి, ఏడీఏ ఎల్లయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలించాలని కేంద్రాల ఇన్‌చార్జ్‌లకు సూచించారు. ఆయన వెంట ఇన్‌చార్జ్ తహసీల్దార్ తారకరామన్, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, ఏఓ స్పందన, పీఈఓ శ్రీనివాస్, హరీశ్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న వీఓఏల నిరవధిక సమ్మె

చిట్యాల : ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ చిట్యాలలో వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె 23వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మంగళవారం వీఓఏలు తమ సమస్యలను తెలియజేస్తూ సీఎం కార్యాలయానికి పోస్టుకార్డులు పంపించారు. సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు సందర్శించి మద్దతు తెలిపారు. వీఓఏలు ఏదుళ్ళ లక్ష్మీ, సువర్ణ, వెంకన్న, సత్యనారాయణ, పద్మ, ఉమ, విజయలక్ష్మీ, శోభ, వనజకుమారి పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని వీఓఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం 23వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో రంగినేని చంద్రకళ, మంజుల, పద్మ, శోభ, జ్యోతి, యాదమ్మ, పురుషోత్తం, విజయ, శాంతి, భీంజీ, సరిత, భారతమ్మ, వనజ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఓఏలు సమ్మెకు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మద్దతూ మంగళవారం తెలిపారు. సైదాబేగం, ఎస్‌కే ఫర్హానా, రోజారాణి, సంతోష, అలివేలు, వెంకటమ్మ, భవాని, యాదమ్మ, జ్యోతి, సుజాత ఉన్నారు.

కేతేపల్లి : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం 23వ రోజుకు చేరుకుంది. సమ్మెకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ ఆదిమళ్ళ సుధీర్, పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామిలు సంఘీభావం తెలిపి సమ్మె శిబిరంలో కూర్చున్నారు. వీఓఏలు తండు సుశీల, ఏడాకుల సంధ్య, కాడంగి వీరభద్రయ్య, విజయశాంతి,రాణి, సత్యనారాయణ, మంగ, భాగ్యలక్ష్మి, పార్వతమ్మ, రామసుశీల పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తా



కట్టంగూర్‌లో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి

కట్టంగూర్ : గ్రంథాలయాల అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆయన సందర్శించి రికార్డులు, భవన పునరుద్ధరణ పనులను పరిశీలించి మాట్లాడారు. శాఖా గ్రంథాలయంలో మరుగుదొడ్ల నిర్మాణానికి జెడ్పీ నిధులు రూ.1.5 లక్షలు మంజూరయ్యారని పేర్కొన్నారు. జెడ్పీటీసీ తరాల బలరాములు, గ్రంథ పాలకురాలు తారకేశ్వరి, వార్డు సభ్యులు అంతటి శ్రీనివాస్, రెడ్డిపల్లి మనోహర్, మునుగోటి ఉత్తరయ్య, లింగయ్య ఉన్నారు.

కేతేపల్లి : గ్రంథాలయాలను అభివృద్ధి చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో మరుగుదొడ్లు, ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఆయన వెంట నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, లైబ్రేరియన్ శ్యాంసుందర్ ప్రసాద్, సిబ్బంది ఎం.పావని తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు నగదు బదిలీ చేయాలి



వినతి పత్రం అందిస్తున్న జీఎంపీఎస్ నాయకులు

చిట్యాల : గొర్రెల పంపిణీ పథకంలో అవినీతికి తావులేకుండా లబ్ధిదారుల ఖాతాలోకి నగదు బదిలీ చేయాలని జీఎంపీఎస్(గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం) జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య ఆధ్వర్యంలో మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల అధ్యక్షుడు కంపె నరేష్, ఆవుల నర్సింహ, బుర్ర మల్లేష్, రెముడాల ఆనంద్, నక్కనబోయిన రాజయ్య, ఆగు అశోక్, జడల రవి, రెముడాల గట్టయ్య, అవిశెట్టి నర్సింహ, చినరబోయిన గట్టయ్య పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో ఎమ్మెల్యే పర్యటన

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని పలు కాలనీల్లో ఎమ్మెల్యే లింగయ్య పర్యటించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.